## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:219 | శుక్రవారం మార్చి 06, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## సైనిక ఘర్షణల ద్వారా సమస్యలను పరిష్కరించలేం: ప్రధాని మోదీ



- ఉక్రెయిన్, పశ్చిమాసియా: ఈ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు త్వరగా ముగియాలని, దౌత్య మార్గాల ద్వారానే శాంతి సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు.
- మద్దతు: శాంతి కోసం జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు.

సైనిక ఘర్షణల ద్వారా ఏ సమస్యనూ పరిష్కరించలేమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో యుద్ధాలకు త్వరగా ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. భారత్ పర్యటనలో ఉన్న ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో చర్చలు నిర్వహించిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడారు.

2లో

## ఇరాన్‌పై దాడి కోసం భారత పోర్టులను అమెరికా వాడుతోందా? ఫ్యాక్ట్ చెక్ చేసిన కేంద్రం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం ఆందోళనను కలిగిస్తోంది. ఇరాన్‌పై దాడి కోసం భారత పోర్టులను అమెరికా వినియోగించుకుంటోందని అగ్రరాజ్య మాజీ అధికారి ఒకరు వ్యాఖ్యలు చేశారు. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార వార్తలంటూ కేంద్ర విదేశాంగ శాఖ 'ఫ్యాక్ట్‌చెక్'లో వెల్లడించింది.

యూఎస్ ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ మెక్‌గ్రెగొర్ అమెరికాలోని ఓ మీడియా ఛానల్‌లో మాట్లాడుతూ.. తమ బేస్‌లు ధ్వంసమయ్యాయని తెలిపారు. అందుకే సమీపంలోని భారత నేవీ బేస్‌లను అమెరికా ఉపయోగించుకోవాల్సి వస్తోందన్నారు. (ఖూూా)



ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా-75

2లో

## అంతర్జాతీయ ప్రమాణాలతో నాంపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని వెల్లడించారు. నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. తొలి దశలో రూ.327 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.


## రూ.16వేల కోట్లతోనే మూసీ సుందరీకరణ పనులు చేయొచ్చు: కేటీఆర్



2లో

# దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

- రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు
- 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు
- ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం
- కటుఉంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం
- పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి
- అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు



అమరావతి, జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. పేజి 2లో ▶

# అర్జున్ టెండూల్కర్ వివాహం

హాజరైన లోకేశ్,బ్రాహ్మణి దంపతులు



2లో

## హోం మంత్రి వంగలపూడి అనితకు అస్వస్థత



అమరావతి: ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీలో అస్వస్థతకు గురయ్యారు. పరీక్షించిన వైద్యులు బీపీ ఎక్కువగా ఉన్నట్లు నిర్ధరించారు. అక్కడి నుంచి ఆమె చికిత్స కోసం విజయవాడ ఆస్పత్రికి వెళ్లారు. అనంతరం తన ఆరోగ్యం బాగానే ఉన్నట్లు హోం మంత్రి అనిత వెల్లడించారు. అలసట కారణంగా చిన్న ఇబ్బంది కలిగిందని, ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు.

## తిరుమలలో మాక్‌డ్రిల్.. పాల్గొన్న తితిదే విజిలెన్స్, సిబ్బంది

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు, పద్మావతి అతిథి గృహంలో గురువారం వేకువజామున నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించాయి. తొలుత రాంభగీచ అతిథి గృహం ఎదురుగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. జిల్లా యంత్రాంగంతోపాటు తితిదే విజిలెన్స్, ఫైర్, ఆలయ సిబ్బంది ఈ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్నారు. 160 మంది ఎన్ఎస్‌జీ గార్డులు, 30 మంది అధికారులు మాక్‌డ్రిల్‌లో పాల్గొన్నారు.



## మద్యం కుంభకోణం.. ప్రణయ్ ప్రకాష్ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు



2లో

- రూ. 3,200 కోట్ల కుంభకోణం: మద్యం సరఫరాలో నిబంధనలు ఉల్లంఘించి సుమారు రూ. 3,200 కోట్ల అక్రమ లాభాలు ఆర్జించినట్లు సీఐడీ నిర్ధారించింది.
- ఎన్నికల నిధులు: 2024 ఎన్నికల కోసం ఈ మద్యం సిండికేట్ సొమ్మును వివిధ ప్రాంతాలకు తరలించినట్లు ఆధారాలు

## ఎండలు షురూ.. ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

హైదరాబాద్: తెలంగాణలో భానుడు భగభగమంటున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మంలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని, వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.



# లడ్డూ కల్తీ..

## నివేదికలను వైకాపా తొక్కిపెట్టలేదా?: మంత్రి ఆనం



- నివేదికల అణిచివేత: గత వైకాపా ప్రభుత్వం హయాంలో లడ్డూ కల్తీకి సంబంధించిన నివేదికలను బయటకు రాకుండా తొక్కేశారని మంత్రి ఆరోపించారు.

అమరావతి: తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని నివేదికలన్నీ చెబుతున్నా.. వైకాపా సభ్యులు దుష్ప్రచారాలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఏపీ శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. తిరుమల లడ్డూపై స్టేట్‌మెంట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వైకాపా సభ్యులు నినాదాలు చేశారు. గందరగోళ పరిస్థితి తలెత్తడంతో మండలి ఛైర్మన్ మోషేను రాజు సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

"జగన్ నాయకత్వంలో నివేదికలను తొక్కిపెట్టిన విషయం అందరికీ తెలుసు. టెండర్లన్నీ మార్చి నిబంధనలను తుంగలో తొక్కారు. తమకు అనుకూలంగా నిబంధనలను మార్చుకున్నారు. కల్తీ జరగడం వాస్తవమేనని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఒప్పుకొన్నారు కదా. ఆనాటి తితిదే ఛైర్మన్లే ఒప్పుకొన్నప్పటికీ.. వైకాపా నేతలు మాత్రం ఒప్పుకోవడం లేదు. వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది" అని ఆనం అన్నారు.

# పూస్తే మట్టెలు అందాజేత



జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మార్చ్ 5, మెదక్ జిల్లా :
చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామానికి చెందిన చికొటి నాగయ్య సిద్దవ్వా ల కుమారుడు చికోటీ గణేష్ వివాహానికి మాజీ వార్డ్ మెంబర్ ముత్తగారి రాజు పూస్తే మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీన రవీందర్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఓ వెంకటేష్

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 05 :



ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఓ వెంకటేష్ ను గురువారం బదిలీ చేస్తూ రాష్ట్ర పోలీస్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి ఈయన గతంలో వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పని చేశారు, ఇక్కడ పనిచేసిన సీఐ శ్రీనివాస్ గౌడ్ మల్టీజోన్ ఐ జి పి ఆఫీస్ హైదరాబాద్ కు బదిలీ అయ్యారు

## ఏవ్రీడే ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 6
కూకట్పల్లి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని చంద్రమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏవ్రీడే ఫుడ్ కోర్ట్ హోటల్ గురువారం రోజున ప్రారంభోత్సవ కార్యక్రమానికి యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి హోటల్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన ఆహారం అందిస్తూ హోటల్ వ్యాపారంలో అభివృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేసారు. యువత ఉద్యోగ అవకాశాల కొరకు ఎదురు చూడకుండా, స్వయం ఉపాధి ఎంచుకొని నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్.యాదగిరి, ఆర్.రాజు, చెడుపాక అనిల్, రామంచ అనిల్, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన ఈవో



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 6
హైదరాబాద్ కూకట్‌పల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన పెద్దిగారి శ్రీకాంత్ గురువారం రోజున శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవాలయ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాలయ అభివృద్ధి మరియు నిర్వహణను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు అవసరమైన సహకారం అందించాలని శ్రీకాంత్ కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ఆలయ నిర్వహణ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## మద్యం కుంభకోణం.. ప్రణయ్ ప్రకాష్ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

మొదటిపేజీ తరువాయి
అమరావతి: ఏపీ మద్యం కుంభకోణానికి సంబంధించి ఏ-52 ప్రణయ్ ప్రకాష్ రిమాండ్ రిపోర్టులో సీఐడీ సంచలన విషయాలు వెల్లడించింది. నిందితుడు కట్టా ప్రణయ్ ప్రకాష్‌ను నేపాల్ సరిహద్దులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రిమాండ్ రిపోర్టులోని అంశాలివీ..
మద్యం కుంభకోణంలో సుమారు రూ.3,200 కోట్ల అక్రమ లాభాలు ఆర్జించారు. మాన్యువల్ ఓఎఫ్ఎస్ విధానం ద్వారా ప్రముఖ మద్యం బ్రాండ్లను మార్కెట్ నుంచి అధికారులు తొలగించారు. కిక్‌బ్యాక్‌లు ఇచ్చిన కంపెనీలకే అనుకూలంగా మద్యం సరఫరా ఆర్డర్లు కేటాయించారు. మద్యం సిండికేట్ బ్రాండ్లను బలవంతంగా అమ్మేందుకు ప్రభుత్వ దుకాణాల సిబ్బందిని ప్రణయ్ ప్రకాష్ బెదిరించాడు. తాడేపల్లిలోని అపార్ట్‌మెంట్‌లో సేఫ్ హౌస్ ఏర్పాటు చేసి వందల కోట్ల నగదు నిల్వ చేశాడు. 2024 ఎన్నికల కోసం మద్యం సిండికేట్ నుంచి వచ్చిన సొమ్మును వివిధ ప్రాంతాలకు తరలించినట్లు సాక్ష్యాలు లభ్యమయ్యాయి.
డిస్టిలరీల నుంచి సిండికేట్ సభ్యులు రూ.150 నుంచి రూ.600 వరకు కేస్ వారీగా లంచాలు వసూలు చేశారు. షెల్ కంపెనీలు, బంగారు నగల వ్యాపారుల ద్వారా నల్లధనాన్ని వైట్ మనీగా మార్చినట్లు సీఐడీ నిర్ధరించింది. అదాన్ డిస్టిలరీస్ పేరుతో బినామీ కంపెనీని ఏర్పాటు చేసి వేల కోట్ల లావాదేవీలు జరిపినట్లు వెల్లడించింది. ప్రభుత్వ ఖజానాకు భారీ గండికొడుతూ మద్యం ధరలను 2 నుంచి 3 రెట్లు పెంచినట్లు రిపోర్ట్‌లో అధికారులు పేర్కొన్నారు. దుబాయ్, థాయ్‌లాండ్ మీదుగా ఆఫ్రికాకు పారిపోయిన నిందితుడు ప్రణయ్ ప్రకాష్.. తిరిగి వస్తుండగా అరెస్టు చేశారు. కోర్టు అనుమతితో నిందితుడిని మార్చి 13వ తేదీ వరకు జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

## లైన్మెన్ దివస్ సందర్భంగా విద్యుత్ కార్మికులకు సన్మానం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
భారత లైన్మెన్ దివస్ సందర్భంగా చొప్పదండి టౌన్- విద్యుత్ సెక్షన్లో విద్యుత్ కార్మికులను సన్మానించారు. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ సూచనలతో డివిజన్, సెక్షన్ స్థాయిలో ఓఅండ్ం విద్యుత్ కార్మికులను అభినందించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సెక్షన్ ఏఈ చంద్రయ్య సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉద్యోగులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎల్ఐ ప్రవీణ్ కుమార్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కె బ్రహ్మానందం, లైన్మెన్ నాగభూషణం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల తరపున సిఎండీ, ఎస్ఈ, డిఈ, ఏడిఈ, ఏఈలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యం

### సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్

వెల్దండ,మార్చి , 06( జనసముద్రం న్యూస్)




మండల పరిధిలోని చేర్కూర్ గ్రామంలో సమస్యలపై సర్పంచ్ శ్రీనివాసులు ప్రత్యేక దృష్టి పెట్టారు, ఈ సందర్భంగా గ్రామంలో నాలుగో వార్డు సమీపంలో తాగునీటి బోరు రోడ్డుపై ఉండడంతో వాహనాలకు రాకపోకలకు ఇబ్బంది అవ్వడంతో సర్పంచ్ శ్రీనివాసులు గురువారం అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ఏర్పాటు చేసే రాకపోకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లాలయ్య,రమేష్, కాలనీవాసులు రామకృష్ణ, మల్లయ్య, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభకు ఎన్నికైన శ్రీ వేంనరేందర్.రెడ్డి కి జఈభవవిజయీాభవ

### ముఖ్యమంత్రి గౌ.. శ్రీ రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు.

జన సముద్రం న్యూస్ మార్చి5
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.



ముఖ్య మంత్రిగౌ.శ్రీ. రేవంత్ రెడ్డి గారి కి అత్యంత సన్నిహితులైన శ్రీ.వేశీ. నరేందర్ రెడ్డి గారు రాజ్యసభకు ఎంపికైన సందర్భంగా శ్రీ మహాగణాధిపతి, శ్రీబా లా త్రిపుర సుందరి మాత, శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి శుభాశీస్సులతో శ్రీనరేందర్ రెడ్డి గారికి అభివందన పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝల. రవికుమార్ తెలియజేశారు.నరేందర్ రెడ్డి ఎంపికలో అధిష్టానం వద్ద ప్రత్యేకచొరవ చూపించిన ముఖ్య మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రామావఝల తెలిపారు

## సైనిక ఘర్షణల ద్వారా సమస్యలను పరిష్కరించలేం: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి
ఇటీవల ఈయూతో కుదుర్చుకున్న 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం'.. భారత్, ఫిన్లాండ్‌ల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు."భారత్, ఫిన్లాండ్‌లకు చట్టబద్ధ పాలన, చర్చలు, దౌత్యమార్గాలపై విశ్వాసం ఉంది. కేవలం సైనిక ఘర్షణల ద్వారా సమస్యలను పరిష్కరించలేం. అది ఉక్రెయిన్, లేదా పశ్చిమాసియా.. ఏదైనా కావచ్చు. వివాదాలను వీలైనంత త్వరగా ముగించేందుకు, శాంతిని నెలకొల్పేందుకు చేసే ప్రతి ప్రయత్నానికి మద్దతు ఇస్తూనే ఉంటాం" అని మోదీ (ఛీుతీవఅఎతీు వీశీఎఱ) తెలిపారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
ఫిన్లాండ్ అధ్యక్షుడితో చర్చల్లో భాగంగా ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. "ఏఐ నుంచి 6జీ వరకు, క్లీన్ ఎనర్జీ నుంచి క్వాంటం కంప్యూటింగ్ వరకు అనేక హైటెక్ రంగాల్లో పరస్పర సహకారానికి కట్టుబడి ఉన్నాం" అని చెప్పారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం భారత్‌కు వచ్చారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పర్యటన చేపట్టారు.

## ఇరాన్‌పై దాడి కోసం భారత పోర్టులను అమెరికా వాడుతోందా? ఫ్యాక్ట్ చెక్ చేసిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి
అయితే ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ భారత విదేశాంగ ఫ్యాక్ట్‌చెక్ ఎక్స్‌లో పోస్టు చేసింది. "ఇవన్నీ తప్పుడు, నకిలీ ఆరోపణలు మాత్రమే. ఇలాంటి కల్పిత, నిరాధార వ్యాఖ్యలను నమ్మొద్దని హెచ్చరిస్తున్నాం" అని విదేశాంగ శాఖ వెల్లడించింది.

**ఇరాన్ యుద్ధనౌకపై దాడి**

హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌక (×తీుఅ ఔుతీంస్త్రఱజూ)పై దాడి జరిగిన వేళ ఈ అసత్య ప్రచారం బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా-75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసిన సంగతి తెలిసిందే. దాడి సమయంలో నౌకలో 180 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో కొంతమందిని శ్రీలంక దళాలు రక్షించగా.. 87 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. మిగతా వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నౌక విశాఖపట్నం నుంచి వెళ్తుండగా శ్రీలంక తీరంలో దాడి జరిగింది.

## దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

మొదటిపేజీ తరువాయి
దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# అర్జున్ టెండూల్కర్ వివాహం

మొదటిపేజీ తరువాయి
ముంబై,మార్చి5: మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. వీరిని సచిన్ టెండూల్కర్ కుటుంబం సాదరంగా స్వాగతించింది. అనంతరం.. ఈ కార్యక్రమానికి హాజరైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో లోకేశ్, బ్రాహ్మణిలు మాట్లాడారు. వివాహ వేడుకలో పాల్గొనడం కోసం లోకేశ్ దంపతులు గురువారం ఉదయం ముంబైకి బయల్దేరి వెళ్లారు.
ఈ సందర్భంగా నారా లోకేశ్ దంపతులు నవ వధూవరులైన అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌లను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కలిసి ఈ వేడుకను మరింత వైభవంగా మార్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అర్జున్ - సానియాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు.

## రూ.16వేల కోట్లతోనే మూసీ సుందరీకరణ పనులు చేయొచ్చు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.
"రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమే. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం"అని కేటీఆర్ అన్నారు.

## అప్పరెడ్డి గూడ గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించిన : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారు
- గ్రామాభివృద్దే మా లక్ష్యం : సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్
- అప్పరెడ్డి గూడ లింగారెడ్డిగూడ గ్రామాలను సమస్యలేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం : సర్పంచ్
- గ్రామ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే మమ్మల్ని సంప్రదించండి : సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్,నూతన పాలకవర్గం



**జనసముద్రం న్యూస్ మార్చ్ 05 నియోజకవర్గం ప్రతినిధి.**

చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల్ అప్పరెడ్డిగూడెం గ్రామంలో నూతన వాటర్ ఫిల్టర్ ప్లాంటు, సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ శరత్ నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ నూతన వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ద్వారా ప్రజల త్రాగునీటి కష్టాలు తీరబోతున్నాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడకు నీరు ముఖ్యమైందని అన్నారు. ఎలక్షన్ సందర్భంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈరోజు అప్పరెడ్డి గూడ గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసిన సర్పంచ్ సందీప్ గౌడ్ గొప్ప మనసు అని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న సర్పంచ్ సందీప్ గౌడ్ ను సంప్రదించి సమస్యలను తీర్చుకోవాలని అన్నారు. రాబోవు రోజుల్లో ఈ రెండు గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లను ఇంకా కొన్ని కేటాయిస్తామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నాయి కాబట్టి అప్పారెడ్డి గూడ లింగారెడ్డిగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ శరత్ మాట్లాడుతూ ఎలక్షన్స్ సందర్భంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం, గ్రామంలో ఉన్న ముఖ్యమైన త్రాగునీటి సమస్యను ఈ వాటర్ ఫిల్టర్ ద్వారా తీర్చబోతున్నామని అన్నారు. కలుషితమైన నీటిని త్రాగడం ద్వారా ప్రజలు అనారోగ్య బారిన పడి నాన్న అవస్థలకు గురికావాల్సి వచ్చేది. గ్రామంలోని ప్రజలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా జీవించడానికి ఈ వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోగాల బారిన పడకుండా శుద్ధమైన మంచినీటిని వినియోగించడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనేక రకాల రోగాలు వ్యాపించడానికి నీరు ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో నీరు ఎక్కువగా త్రాగడం జరుగుతుంది కాబట్టి గ్రామ ప్రజలు ఈ వాటర్ ఫిట్టర్ ప్లాన్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామంలో ఇంకేమైనా సమస్యలు ఉంటే గ్రామసభల్లో నూతన పాలకవర్గంతో చర్చించి విడతల వారీగా పరిష్కరిస్తామని అన్నారు. గ్రామ ప్రజలు ఎవరు దిగులు చెందకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డిప్యూటీ సర్పంచ్ శరత్,పోలేపల్లి లక్ష్మమ్మ, జగదీష్ గౌడ్, మల్లేపల్లి లావణ్య, పత్తి మల్లేష్, పత్తి, సుజాత, కందివనం సరిత జైపాల్ గౌడ్, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - భీమ్ భరత్

- ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ మరియు వారి సతీమణి రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్





**జనసముద్రం న్యూస్ మార్చ్ 05 చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి.**

శంకర్ పల్లి మండల పరిధిలో చందిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ శ్రీజ్యోతి భీమ్ భరత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..ఈ కార్యక్రమంలో శంకర్ పల్లీ మండలం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి గారు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, బద్దం కృష్ణ రెడ్డి గారు , సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్ మాజీ ఎంపిటిసి అజాజ్ , కౌన్సిలర్ సమీ, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి , శశికిరణ్ , తౌఫీక్ , శివ , అంతప్పగూడ పెంటయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు సంజయ్ , సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపాల్పూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సర్పంచ్ -- కర్రే లక్ష్మి

- గ్రామ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్న సర్పంచ్





**ఎల్కతుర్తి, మార్చి 05 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ కర్రే లక్ష్మి ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ప్రతి రోజు ఉదయం గ్రామంలో తిరుగుతూ పరిశుభ్రత పనులు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి సమస్యలను పరిశీలిస్తూ వెంటనే పరిష్కారం చూపిస్తున్నారు. గ్రామంలో ఎక్కడైనా సమస్య ఉన్నట్లు తెలిసినా తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు.గ్రామంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కాలువల శుభ్రపరచడం, చెత్త నిర్వహణ, తాగునీటి సౌకర్యాల మెరుగుదల వంటి పనులు కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజల సహకారంతో అన్ని విభాగాల్లో గోపాల్‌పూర్‌ను ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సర్పంచ్ కర్రే లక్ష్మి తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఒకే తాటిపై నిలబడి కలిసి పనిచేస్తే గోపాల్‌పూర్‌ను నిజమైన ఆదర్శ గ్రామంగా మార్చగలమని ఆమె అన్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు.అలాగే రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గోపాల్‌పూర్‌ను మండలంలోనే కాక జిల్లాలో కూడా ఒక మోడల్ గ్రామంగా నిలపాలని సంకల్పంతో పనిచేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

అమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రతిభా నగర్ కాలనీలో అండర్ డ్రైనేజీ పనులను మున్సిపల్ ఛైర్మన్ పత్యా నాయక్. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, 15వ వార్డు కౌన్సిలర్ ఎంగలి భాగ్యలక్ష్మి రఘు పాల్గొన్నారు. కాలనీలో మురుగునీటి సమస్య పరిష్కారానికి ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. స్థానికులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



## గ్రామ అభివృద్ధియే లక్ష్యం: అమెజాన్ సంస్థ సహకారంతో సోలార్ లైట్ల ఏర్పాటు





**షాబాద్ మండలం, పెద్దవీడు, జనసముద్రం న్యూస్, మార్చ్ 05, చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి.**

గ్రామ అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్పొరేట్ సంస్థల సహకారంతో గ్రామంలో వెలుగులు నింపే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. అమెజాన్ సంస్థ వారి సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద అందించిన సహకారంతో గ్రామంలో నూతనంగా సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ చక్కటి రాజ సులోచన (దేవేందర్ రెడ్డి) గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రాధాన్యత అని, సోలార్ లైట్ల ఏర్పాటు వల్ల విద్యుత్ ఆదా అవడమే కాకుండా రాత్రి సమయాల్లో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చక్కటి రాజ సులోచన , డెప్యూటీ సర్పంచ్ రవీందర్ నాయక్,వార్డు సభ్యులు, శ్రీలత శేఖర్, పవన్ గౌడ్, సంధ్య రెడ్డి,కృష్ణ గౌడ్, ప్రవీణ్,కార్యదర్శి సింధు, తో పాటు గ్రామ పెదాలు దేవేందర్ రెడ్డి. ప్రజలు మరియు అమెజాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామంలో వెలుగులు నింపేందుకు కృషి చేసిన సర్పంచ్ మరియు సహకరించిన అమెజాన్‌సంస్థను గ్రామస్తులు అభినందించారు.

## నక్కలపల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

**మొయినాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా జనసముద్రం న్యూస్, మార్చ్ 05 చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి.**




నక్కలపల్లి: గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, నక్కలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య , ఘనంగా పంపిణీ చేశారు.ప్రభుత్వ లక్ష్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో ఇంకా అర్హులైన వారు ఉంటే, వారిని కూడా ఈ పథకంలో చేర్చేలా అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.త్వరలోనే సొంత ఇల్లు నిర్మించుకోబోతున్నామన్న సంతోషంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్ , పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడం పట్ల గోపాల్ రెడ్డి, మంగళారం బుచ్చయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరీ రవి, నాయకులు భాను గౌడ్, గౌరీ శ్రీకాంత్, ఎండి ఆషం మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన

**సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో**

**ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.19.90 లక్షల వ్యయంతో**



**ఎల్కతుర్తి, మార్చి 05 (జనసముద్రం):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 19.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ కాంపౌండ్ వాల్ పనులను ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ముప్పు మానస మహేందర్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ మెంబర్ అశోక్ రెడ్డి, మండల నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి, డాక్టర్ రమేష్, హింగే శ్రీకాంత్, ఎంఈఓ చదువుల సత్యనారాయణ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన “మీనాక్షి రియల్ ఎస్టేట్” ఆఫీస్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి .

**జనసముద్రం న్యూస్ మార్చ్ 05 చేవెళ్ల నియోజకవర్గం**

షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో అత్తిలి శ్రీనివాస్ రెడ్డి నూతనంగా నిర్మించిన “మీనాక్షి రియల్ ఎస్టేట్” ఆఫీస్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచ్ శాంతమ్మ యాదయ్య, నాయకులు జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సత్తయ్య, జాంగిర్, నర్సింలు, విష్ణువర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, కిషోర్, సూర్య, ప్రవీణ్, రవి, శేఖర్, రమేష్, రాఘవేందర్, ప్రశాంత్, గౌస్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు





# మణుగూరులో జిల్లా కలెక్టర్ అంకిత్ సుడిగాలి పర్యటన ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు..

- విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.
- నాణ్యమైన భోజనం అందించడం అందరి బాధ్యత.
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించము : జిల్లా కలెక్టర్ అంకిత్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం మణుగూరు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల, గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వ గది, మందుల సరఫరా విధానం, ఔట్‌పేషంట్ విభాగం, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం గురించి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌లో ఆహార తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల వివరాలు తెలుసుకొని ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరి యూనిట్ ద్వారా సరఫరా అవుతున్న చిక్కీలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం మరియు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి వారికి పాఠాలు ఎలా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం మరియు ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం పంపిణీ విధానం, పిల్లల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీటి సదుపాయం, పరిశుభ్రత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, గుడ్లు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి గుడ్ల పరిమాణాన్ని పరిశీలించారు. పిల్లలకు అందించే పోషకాహారం మెనూ ప్రకారం సమయానికి అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆటపాటల ద్వారా బోధన విధానాన్ని కూడా పరిశీలించారు. పిల్లలకు పోషకాహారం నాణ్యంగా, పరిశుభ్రంగా అందేలా, కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, వైద్యులు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఉపాధ్యాయులు విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ భవిష్యత్తుకు తామే పునాది వేసుకోవాలి...





- మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి...
- మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి .

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ కళ్యాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గురువారం ముఖ్యఅతిథిగా హాజరైన మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలను ఎదుర్కొనేందుకు విచక్షణతో ముందుకు సాగాలన్నారు. ఈ వయసులో అనేక హార్మోనల్ అసమతుల్యత వల్ల, మనని ప్రభావితం చేసే వివిధ సామాజిక మాధ్యమాల వల్ల, చెడు వ్యసనాలకు లోనయ్యే ప్రమాధం ఉందని, వీటికి దూరంగా ఉంటూ చదువు పైనే దృష్టి మరల్చాలని, కోరుతూ, దుర్వ్యసనాల వల్ల సమాజంలో జరుగుతున్న వివిధ పరిణామాలను ఉదాహరణలతో వివరించారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడపడం నిషేధమని, తద్వారా వారి తల్లిదండ్రులకు కూడా కేసు నమోదవుతుందన్నారు. విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం వేణు, మస్తానయ్య, లలిత మమత, రాజా సింహ, దయానంద్, స్రవంతి, కళ్యాణ్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ధరూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆడబిడ్డకు చీర కానుక పెట్టీ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం ( మార్చి 05)**



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగం ప్రణీత దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై కొత్తపల్లి లింగం ప్రణీత కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కానుకగా చీర ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ చావీజ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు సర్పంచ్ శీలం సురేందర్,ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్,పీూూ వాసవీ,కార్యదర్శి అజయ్,

మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ మల్లేశం,సర్పంచ్ లు గోడిసెల గంగాధర్, సంగేపు మహేష్,మాజీ ఉప సర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు,అర్బన్ మండల,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన

- ఆర్ అండ్ బి అధికారులు స్పందించి విద్యార్థుల భద్రత కోసం స్పీడ్ బ్రేకర్లు వేయాలి

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మార్చ్ 5, మెదక్ జిల్లా:**



చిన్నశంకరంపేట మండలంలోని చెన్నాయపల్లి బీటీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన చేపట్టారు. చేన్నాయపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల రోడ్డుకు దగ్గరగా ఉండి ప్రహరీ గోడ కూడా లేదు. రహదారిపై వాహనాలు స్పీడ్ గా వెళ్లడంతో గతంలో విద్యార్థులకు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయి ఇదే రూట్ లో ఖాజాపూర్ గ్రామంలో కావేరి స్టీల్ కంపెనీ ఉండడంతో భారీ భారీ లారీలు కూడా వెళ్తూ ఉండడం జరుగుతుంది కాబట్టి ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఈ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధం అమలు చేయాలి..

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ గురువారం పోలీసు అధికారులకు వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ చౌలం కేశవరావు ఉపసర్పంచ్ ఈసం కోటేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పెరుగుతున్న మద్యపాన ప్రభావం వల్ల కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశంలో మద్యపాన నిషేధంపై తీర్మానం చేయబడినట్లు తెలిపారు.

గ్రామ పరిధిలో ఎవరైనా మద్యం విక్రయం లేదా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారికి రూ. 25,000 జరిమానా విధించాలని తీర్మానించామని వెల్లడించారు. అదేవిధంగా, మద్యం అక్రమ విక్రయాలను గుర్తించి అధికారులకు సమాచారం అందించి పట్టించేందుకు సహకరించిన వారికి ప్రోత్సాహకంగా రూ. 2,000 నగదు బహుమతి అందజేయాలని నిర్ణయించామని తెలిపారు. గ్రామంలో మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకొని, యువత భవిష్యత్తు దృష్ట్యా మద్యపానాన్ని పూర్తిగా అరికట్టాలని వారు పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే ఉపయోగించాలి.

- నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలి.
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే ఉపయోగించాలని, నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ గారి మణుగూరు పర్యటన సందర్భంగా మణుగూరు లో కలెక్టర్ గారిని కలిసి ఈ విషయంపై మాట్లాడి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి టి పి ఎస్ నిర్మాణం కోసం నిర్వాసిత గ్రామాల ప్రజలు భూములు ఇచ్చి, దాని నుండి వెలువడే కాలుష్యాన్ని భరిస్తూ, రోగాల బారిన పడుతూ ఇబ్బంది పడుతుంటే, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి కోసం ఉపయోగించవలసిన బిటిపిఎస్, సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించకుండా, బయటి ప్రాంతాలకు తరలించడం వలన నిర్వాసిత గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి, బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారం పట్టించుకునే వారే లేరా

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చ్ 5**

కోనరావుపేట మండల కేంద్రంలో వీధి కుక్కలు పశువులపై దాడి చేస్తూ గాయపరిచిన పట్టించుకునే నాధుడు లేడు మండల కేంద్రంలో పశువుల దవాఖాన ఉన్నప్పటికీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం గ్రామంలో రైతులు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలోని కరెడ్ల రాజేందర్ అనే రైతుకు సంబందీశీచి ఇదివరకు మూడుసార్లు కుక్కల కాటుకి మూడు గేదలు చనిపోవడం జరిగింది ఇప్పుడు కూడా ఈ రోజు మరో దూడకు కుక్కలు దాడిచేసి భయంకరంగా గాయాలు చేయడంచూసిన గ్రామంలోని ప్రజలు భయాందోళనలతో గురవుతున్నారు ఇప్పటికైనా సదరు డాక్టర్ స్పందించి దూడకు చికిత్స చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.




# ధరూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆడబిడ్డకు చీర కానుక పెట్టీ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం ( మార్చి 05)**

జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగం ప్రణీత దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై కొత్తపల్లి లింగం ప్రణీత కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కానుకగా చీర ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చావీజ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు సర్పంచ్ శీలం సురేందర్,ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్,పీూూ వాసవీ,కార్యదర్శి అజయ్,
మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ మల్లేశం,సర్పంచ్ లు గోడిసెల గంగాధర్, సంగేపు మహేష్,మాజీ ఉప సర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు,అర్బన్ మండల,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి....

- మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక....
- అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్....
- ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ...
- ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం...
- మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం....
- మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం....
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక...
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....





**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం మార్చి 05( జనసముద్రం న్యూస్):-**
మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు.

, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలునిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం -- ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి (ఎర్రివ్ అలీవ్ ) కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత , రక్షణ -- డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు--విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.

మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలునిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు . మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక.

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి.05**
మహబూబాబాద్, జిల్లా లో




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మార్చి 6 నుండి జూన్ 12 తేదీ వరకు నిర్వహించబోతున్న 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ జిల్లాలో చేపట్టబోతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రణాళిక వివరాలను వివరించారు..మొత్తం నాలుగు దశలో ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాల్లో ఆరోగ్య శిబిరాలు, క్షేత్రస్థాయిలోని ప్రజలకు అన్ని ఆరోగ్య కార్యక్రమాల పైన అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక వైద్య నిపుణుల చేత ఆరోగ్య శిబిరాల నిర్వహణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తొలిదశ. మార్చి 6 నుండి 31 మార్చి వరకు . అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జి జి హెచ్ మహబూబాబాద ఆసుపత్రి నుండి ప్రత్యేక వైద్య నిపుణుల చేత శిబిరాల ఏర్పాటు. ( గైనిక్, ఆర్తో, చిన్నపిల్లల, డెంటల్ మరియు కంటి డాక్టర్ల చేతష ఆరోగ్య సేవలు అందించడం. మార్చ్ 8 వ తారీకున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8 నుండి 31 మార్చి వరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ప్రత్యేక ఆరోగ్య సేవలు. అన్ని పాఠశాలలోని పిల్లలకు వైద్య విధాన పరిషత్ సిబ్బంది, ఆర్ బి ఎస్ కే కో ఆర్డినేషన్ తో ఆరోగ్య సేవలు. ఎన్జీవోస్ కి, ఉద్యోగస్తులకు సిపిర్ పైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం. రక్తహీనత పరీక్షలు, రుతు సంబంధమైన ఆరోగ్య సమస్యలు, మానసిక రుగ్మతులపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ దశ. ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి 15 ఏప్రిల్ వరకు. అన్ని ఉప కేంద్రాల్లో, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల లో అసంక్రమిత వ్యాధుల క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహణ స్క్రీనింగ్ నిర్వహించడం.

ఏప్రిల్ 6 వ తారీకు నుండి 11 వ ఏప్రిల్ వరకు. ( రోజువారి కార్యక్రమాల వివరాలు ).

6 వ ఏప్రిల్. క్షేత్రస్థాయిలో ( ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, ఏఎన్ఎం , ఆశ ద్వారా)ఆహార భద్రత పైనఅవగాహన కార్యక్రమాలు.

7.ఏప్రిల్. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ నిర్వహణ.

8 ఏప్రిల్. సబ్ జైల్, ట్రక్ డ్రైవర్స్ కు మరియు ట్రాన్స్ జెండర్లకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన మరియు స్క్రీనింగ్ నిర్వహణ.

9.ఏప్రిల్. సేఫ్ మదర్ డే. గృహ సందర్శన ఆశ వర్కర్ మరియు ఏఎన్ఎం

10 వ ఏప్రిల్. ఎండాకాలంలో సంభవించే ఆరోగ్య సమస్యల పైన అవగాహన మరియు ూ=ూ పంపిణీ, లభ్యత.

11 ఏప్రిల్. మాదక ద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమాలు.

మూడవ దశ. ఏప్రిల్ 16 నుండి 15 మే వరకు

అన్ని ఆరోగ్య కేంద్రంలో అంటు వ్యాధులు,నిర్మూలన మరియు కీటక జనిత వ్యాధులు, క్షయ వ్యాధి మరియు ఎండాకాలంలో సంభవించే ఆరోగ్య సమస్యల నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట.

నాల్గవ దశ. మే 16 వ తారీకు నుండి 12 జూన్ వరకు.

ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం.

క్షేత్రస్థాయిలో గృహ సందర్శనలో ముందస్తుగా ఆరోగ్య సమస్యలను గుర్తించడం.

అవసరం ఉన్న వారిని పై స్థాయి ఆసుపత్రికి పంపించడం. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని మరింత విస్తృత పరచడం. మహిళలకు రుతు సంబంధమైన ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించడం చికిత్స. సీజనల్ వ్యాధులు సంభవించే ఆరోగ్య సమస్యల పైన ప్రజల్లో అవగాహన పెంచడం. మాతా శిశు ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహించడం. ఆరోగ్య సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం. ఎన్సిడి స్క్రీనింగ్ మెరుగుపరచడం. ఆహార భద్రత పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మానసిక రుగ్మతల పైన అవగాహన కల్పించడం. వృద్ధాప్యంలో సంభవించే ఆరోగ్య సమస్యలను గుర్తించడం. సిపిర్ శిక్షణ విస్తృతం చేయడం. రికార్డుల నిర్వహణ, పాఠశాలలో మరియు హాస్టల్లోని విద్యార్థులకు =దీూఖ సిబ్బందిచే ఆరోగ్య సమస్యల పైన పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన కల్పించడం. గర్భిణీ స్త్రీలకు తల్లులకు విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించుట. మొదలగు ఆరోగ్య సేవలు మెరుగుపరుచుకొని ప్రజలకు మరింత నాణ్యమైన సేవలో అందించాలని తెలిపారు.

# బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 5**
మహబూబాబాద్ జిల్లా..
బయ్యారం మండలంలో ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేయడం పోలీస్ శాఖ బాధ్యత అని మరోసారి నిరూపించారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన ఘటన బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మధ్యాహ్నం సుమారు 1:45 గంటల సమయంలో, బయ్యారం గ్రామానికి చెందిన రాయల సతీష్ అనే వ్యక్తి గాయపడిన కారణంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బయ్యారం ఎస్.ఐ. తిరుపతి సంఘటన స్థలానికి స్వయంగా వెళ్లి బాధితుడిని పరామర్శించి, అతని నుండి ఫిర్యాదును స్వీకరించారు. బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్-సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి ఈ కేసును బి ఎన్ఎస్ చట్టంలోని నమోదు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా కూడా ప్రజలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, పోలీసులు ప్రజల భద్రత కోసం మహబూబాబాద్ జిల్లా పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. అవసరమైన సందర్భాల్లో పోలీసులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారు. ఈ సంఘటన పోలీసులు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నారో, ప్రజల సమస్యలను ఎంత బాధ్యతగా తీసుకుంటారో చూపించే మంచి ఉదాహరణగా నిలిచింది.

# యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యువనేత సంతోష్ రావు.....

- అన్ని రంగాల్లో యువతను ప్రోత్సహిస్తున్న సంతోష్ రావు.....
- సేవా కార్యక్రమాలు ఆలయాల నిర్మాణంలో ఆర్థిక సాయంలో ముందు....
- రాజకీయాల్లో సంతోష్ రావు ఉన్నత పదవులు పొందాలని కొల్చారం మండలం యువత....



**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం మార్చి 05( జనసముద్రం న్యూస్):-**
మెదక్ జిల్లా కొల్చారం మండలం మారుమూల పల్లెటూరు కోనాపూర్ గ్రామానికి చెందిన తుంకులపల్లి సంతోష్ రావు నేటి యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ఆదర్శంగా నిలుస్తున్నారు. కొల్చారం మండలంలోని పలు గ్రామాల్లో యువతను ప్రోత్సహిస్తూ క్రీడా సామాగ్రిని అందజేస్తున్నారు. క్రికెట్, వాలీబాల్, టూ రన్ వంటి క్రీడా పోటీలు నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్నారు. కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన యువజన విభాగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అనుచరుడిగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ఎక్కడ ఏ కార్యకర్తకు సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ పరిష్కరించిన ఘనత ఆయనకు దక్కిందని పలువురు కొనియాడుతున్నారు. అనారోగ్యంతో బాధపడే కుటుంబాలకు తన వంతు ఆర్థిక సాయం అందించడమే కాకుండా.. ప్రభుత్వం తరపున సిఎంఆర్ ఫ్ , ఎల్ఓసీ వంటివి అందేలా కృషి చేస్తున్నారు. తన రాజకీయ గురువు మదన్ రెడ్డి ఉన్నా లేకపోయినా నమ్మిన పార్టీని వీడకుండా.. ప్రస్తుత ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. మండలంలోని సర్పంచులు, నాయకులతో కలిసిమెలిసి ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్నారు.

యువజన నాయకుడిగా రాజకీయాల్లో అందరితో సుపరిచితుడై చిన్న వయసులోనే మంచి పేరు సంపాదించుకున్నారు. గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆలయాలకు తన వంతు ఆర్థిక సాయం అందించడం ఆయన నిరంతరం కొనసాగిస్తున్నారు. ఏడుపాయల వనదుర్గ మాత దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తుల కోసం తన సొంత ఖర్చుతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్యాడ్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు.

సీనియర్ నాయకుల ప్రోత్సాహంతో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు సంతోష్ రావు తెలిపారు. తన సొంత గ్రామంలో ఓసీ జనరల్ కు కేటాయించిన సర్పంచ్ పదవికి పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ తన అనుచరుడి కోరిక మేరకు ఆ స్థానాన్ని త్యాగం చేసి అతడిని గెలిపించుకున్న గొప్ప మనసు ఆయనదని గ్రామస్థులు చెబుతున్నారు. రాజకీయాల్లో ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన నైజమని కార్యకర్తలను ఎప్పుడూ దూరం చేసుకోకుండా నిత్యం పలకరిస్తూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పలువురు కొనియాడుతున్నారు.

# సారాయి అమ్మకం దారులకు 70,000/- జరిమానాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 5**




మహబూబాబాద్ మున్సిపాలిటీలోని మూడు కొట్ల సెంటర్ మరియు కంకరబోడుకు చెందిన బొమ్మగాని సామ్రాజ్యం మరియు బొమ్మగాని ఆదిలక్ష్మి ఇద్దరూ గతంలో సారాయి అమ్ముతూ పట్టు పడగా వారి పై కేసులు నమోదు చేసి మహబూబాబాద్ తాహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. వారు మరల సారాయి అమ్ముతూ పట్టు పడగా వారిపై కేసు నమోదు చేసి తాహసిల్దార్ ముందు హాజరు పరచగా , తాహసిల్దార్ వారికి 70 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. అట్టి జరిమానాను వారు చెల్లించడం జరిగింది

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా, సమర్థవంతంగా అమలు చేయాలి:

- పాఠశాలలు, వసతి గృహాలు, ఫైళ్ళ క్లియరెన్స్ , పారిశుధ్య పరిశుభ్రత నిరంతర పర్యవేక్షణ అవసరం
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 5**





మహబూబాబాద్ జిల్లా,
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లాలో 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం -- ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి ( ఏఆర్ఆర్ ఐ ఈ ఏ ఎల్ ఐ వి ఈ) కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ -- డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు--విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు.మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు.మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు.వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలు, విద్యాసంస్థలపై ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ , తొర్రూరు రెవెన్యు డివిజినల్ అధికారులు కృష్ణవేణి, గణేష్,

# పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరికి బాధ్యత,

- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డి. మధుకర్,
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ధి సిరిపురం మధుకర్ మార్చి 5, 2026:**






పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రాంతంలో గల 32వ డివిజన్ లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, లతో కలిసి మంచిర్యాల శుభ్రత - ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే 99 రోజులలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పారిశుద్ధ్య మాత్రమే కాకుండా ఆ ఏ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న జనన, మరణ, భవన నిర్మాణ, ఇతర ధ్రువపత్రాలకు సంబంధించి ఫైళ్ళ క్లియరెన్స్ కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటింటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహాలు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలలో చెత్తను రోడ్డుపై, మురుగు కాలువలలో వేసినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే కార్యక్రమం విజయవంతం అవుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు.
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డి. మధుకర్, మాట్లాడుతూ శుభ్రత కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, మున్సిపల్, విద్యుత్, త్రాగునీరు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముందు రోజు డివిజన్లో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్ లు, హాస్పిటల్ లు, వ్యాపార సముదాయాలు, మద్యం దుకాణాల నిర్వాహకులు శుభ్రత విషయంలో నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.
నస్పూర్ మండలం తీగల్ పహాడ్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును మంచిర్యాల, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు దేశ్ పాండే, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి త్రైమాసిక పరిశీలనలో భాగంగా సందర్శించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 5, 2026:**

అభివృద్ధిలో భాగంగా చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలంలో చేపట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను





పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో భాగంగా చేపట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో ప్రభుత్వం 200 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలాన్ని చెన్నూరు మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. పాఠశాలకు నిర్మాణానికి సంబంధించి పనులను త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టి పనులు కొనసాగిస్తుందని, ఈ క్రమంలో గుత్తేదారుల సమన్వయంతో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, పెండింగ్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులలో పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న ఆదనపు తరగతి గదులు, భోజనశాల, వంటశాలల నిర్మాణ పనులు, మధ్యాహ్నం భోజన పథకం అమలును మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతిగదులు, భోజనశాలను పరిశీలించారు. మండల తహసిల్దార్ పరిధిలో భూభారతి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రతిరోజు తమ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై మండల పంచాయతీ అధికారి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

# ఎల్కతుర్తి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం -- మహిళ మృతి, యువకుడికి గాయాలు

**ఎల్కతుర్తి మార్చి 05(జనసముద్రం)**






హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భీమదేవరపల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి రమేష్ (తండ్రి వెంకటయ్య, వయస్సు 50, ముదిరాజ్, వృత్తి మేస్త్రి) కుమారుడు గంగిరెడ్డి కిరణ్ (వయస్సు 26, కూరగాయల వ్యాపారి) తన అమ్మమ్మ గంగిరెడ్డి రాధమ్మ (భర్త వెంకటయ్య, వయస్సు 60, వృత్తి వ్యవసాయ కూలి)తో కలిసి గురువారం మధ్యాహ్నం శంకరపట్నం నుండి హనుమకొండకు బైక్‌పై బయలుదేరారు.వారు యూనికాన్ బైక్ (నంబర్ టీఎస్ 02 ఇవి1465)పై ప్రయాణిస్తున్న సమయంలో మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ప్రమాదం జరిగింది. వెనుక నుండి వచ్చిన లారీ (నంబర్ ఎంపీ 09 డి యల్ 9525)ను డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరూ కింద పడిపోయారు .ప్రమాదంలో గంగిరెడ్డి రాధమ్మపై లారీ ముందు టైరు వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. గంగిరెడ్డి కిరణ్‌కు ఛాతి మరియు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో రోడ్డు మీద వెళ్తున్న వారి అల్లుడు భరత్, నరేష్ (భీమదేవరపల్లి) గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం గాయపడిన కిరణ్‌ను కారులో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ సికిందర్ పటేల్‌పై తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు అధికారులను కోరుతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొన సాగిస్తున్నట్లు ఎల్కతుర్తి ఎస్సై ఎ. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఏలూరు రోడ్ లో రేణుక హాస్పిటల్ వెనకమాల ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న వ్యక్తులపై వన్ టౌన్ సీఐ దాడులు నిర్వహించారు..

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చి.05.



గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలూరు రోడ్ లోని బొమ్మరిల్లు థియేటర్ ఆపోజిట్ లో ఉన్న రేణుక హాస్పిటల్ రోడ్ లో ఉన్న ఒక ఇంట్లో తేదీ 04-03-2026 న అర్ధరాత్రి సమయం లో పేకాట ఆడుతున్నారనే నమ్మకమైన సమాచారం అందిన మేరకు, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ తమ సిబ్బంది సహాయంతో సదరు ప్రదేశంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సందర్భంగా జూదం ఆడుతున్న 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి సుమారు రూ.9,360/- నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనపరచుకున్నారు.



## సస్పెండ్ కు గురైన.. ఈసీ బెల్లంకొండ కిషోర్

ఫిబ్రవరి 27 జనసముద్రం (అర్ధవీడు) ప్రతినిధి వెంకటేశ్వర్లు

అర్ధవీడు మండలంలో విధులు నిర్వహిస్తూ లేని మొక్కలను, ఉన్నవిగా చూపిస్తూ లక్షల రూపాయల అవినీతికి పాల్పడిన, ప్రస్తుత మార్కాపురం ఉపాధి హామీ పథకంలో ఈ.సి. గా విధులు నిర్వహిస్తున్న బెల్లంకొండ కిషోర్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన పి.డి. జోసెఫ్ కుమార్.

## ఆరుకులో అభి మాన నాయకున్ని కలిసినవై.సీపీ నాయకులు

జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి తేది 5



అల్లూరి జిల్లా అరకు వై సిపీ అధినేత మాజీ ముఖ్య మంత్రివర్యులు, ప్రస్తుతప్రతీ పక్ష నేత వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని అరకు లో మర్యాద పూర్వకముగా కలిసిన రాష్ట్ర వై. సీపీకార్య దర్శి భూసరి కృష్ణ, హేమంత్ కుమార్, చింతపల్లి ప్రస్తుతఎమ్మెల్యే విశ్వేశర రాజు తదితరులుకలవడం జరిగింది.
జగన్ రాకసందర్బంఏదైనా కార్యకర్తలలో సంతోషం, నింపింది.

## జంబుగుంపలలో నీటి దాహం తీరేది ఎప్పుడు?
## - గొంతు ఎండుకొస్తున్న గుక్కెడు ఇవ్వరా.






కుందుర్పి మర్చి 5,జనసముద్రం న్యూస్ :

మండల పరిధిలోని జంబుగుంపల గ్రామంలో తాగునీటి సమస్య కటకటగా మారిందని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. అసలే వేసవికాలం సమీపించడంతో తాగునీటి దాహార్తిని తీర్చుకోవడానికి తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి సౌకర్యం కల్పించేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని వీధి కొళాయి ల కు, ట్యాంకర్లకు నీటి సౌకర్యం కల్పించలని తెలిపారు. 30, కుటుంబాలు నీళ్లు లేకపోగా దాహార్తి కోసం బోరు బావులను ఆశ్రయించవలసిన దుస్థితి నెలకొంది అన్నారు.లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయం ను ముట్టడి చేస్తామని ఆ గ్రామస్తులు తెలిపారు.


## పోలేపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహణ

దొనకొండ మార్చి 5 జనసముద్రం :



మండలం లోని పోలేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల నందు 11 గంటలకు బి.జే.యస్. హెరాల్డ్. ఆప్తాలమిక్ ఆఫీసర్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, దొనకొండ. వారు పాఠశాల నందు మెడికల్ క్యాంపస్ నిర్వహించి, విద్యార్థులను పరీక్షించి,ముగ్గురూ విద్యార్థులకు దృష్టి లోపం వున్నట్లు గుర్తించినట్లు తెలియజేసియున్నారు.
వారికి అద్దాలకు సిఫారసు చేసియున్నారు.గ్రామం లోని పెద్ద వారిని అందరినీ పరిశీలించగా ముగ్గురూ కి ఆపరేషన్ అవసరమని చెప్పి ,శంకర్ హస్పిటల్ కు రేఫర్ చేసియున్నారు.
ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అదిమూలపు ప్రభుదాసు మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు పి. పావని , బి.వినయ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య






కుందుర్పి మర్చి 5,జనసముద్రం న్యూస్:

అనంతపురం నగరంలోని శ్రీ 7 కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకకు మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు.
ఎంపీడీఓ దేవాదాస్ ఆహ్వానం మేరకు రేఖ వెడ్స్ గౌతమ్ ల వివాహ మహోత్సవానికి విచ్చేసిన ఆయన, నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు ఎంపీపీలు జడ్పిటిసిలు వైసీపీ సీనియర్ నాయకులు వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్లులు నిర్మాణ పనులను పరిశీలించిన లంకా సత్యనారాయణ.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 5 ద్వారకాతిరుమల.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ద్వారకాతిరుమల మండలంలో వివిధ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను రామన్న గూడెం గ్రామ పంచాయతీలో రూ.90 లక్షలతో దేవినేని వారిగూడెం ఎస్సీ కాలనీ వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణాన్ని , తిమ్మాపురం గ్రామం నుంచి మెట్టగూడెం మీదుగా వెంకటకృష్ణపురం వరకు రూ.1.15 కోట్లతో బీటీ రోడ్డును రామన్నగూడెం మెయిన్ రోడ్డు నుంచి హైస్కూల్ వరకు రూ. 22 లక్షలతో సి సి రోడ్ నిర్మాణ పనులను గురువారం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ,ద్వారకా తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్దేశించిన సమయానికి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ దారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ , సొసైటీ చైర్మన్ బొబ్బ రాము , రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,గువ్వల మావుళ్ళ రావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్స్ అందజేసిన యాగంటి

జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మార్చి 5:



మాచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులను కలిసి ఈ నెల 16వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఎగ్జామ్స్ కావాల్సిన మెటీరియల్స్ ను విద్యార్థులకు సొంత ఖర్చులతో మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జున రావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ.. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిలిచినందుకు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ అయ్యపు రెడ్డి హరిణి కి ధన్యవాదాలు తెలిపారు. జీవితంలో ఎదగటానికి మొట్టమొదటి బీజం పడేది స్కూల్ నందు అని వెల్లడించారు. విద్యార్థులందరూ కూడా జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుకుంటున్నాను అని వెల్లడించారు. దేశం పట్ల గౌరవం తల్లిదండ్రులు మీద ప్రేమ అనురాగాలతోటి ఉండాలని విద్యార్థి విద్యార్థులకు యాగంటి మల్లిఖార్జునరావు సూచించారు. పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు అందరూ కూడా గ్రాడ్యుయేట్ అయ్యి కాలేజీ నుంచి బయటకు వచ్చేసరికి మన ఆంధ్ర రాష్ట్రంలో వందల కంపెనీలు వస్తాయని మీరు ఉద్యోగ అవకాశాల కోసం ఏ రాష్ట్రానికి కానీ వేరే దేశానికి కానీ వెళ్లకుండా మన రాజధాని అమరావతి లో ఆంధ్రప్రదేశ్ లోనే భారీగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని విద్యార్థిని విద్యార్థులకు వెల్లడించారు. ఇప్పుడు వస్తున్న సాంకేతికను విద్యార్థులు అందరూ కూడా అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చదువు చెప్పిన గురువులు పట్ల ఎప్పుడూ అంకితభావంతో ఉండాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిక్కా కొండలు, బొట్టు కోటేశ్వరరావు, దుర్భాగులు ప్రసాద్ రావు, బ్రహ్మయ్య, స్కూల్ డీన్ అనిల్ కుమార్,ఇంచార్జి శివ, స్కూల్ టీచర్స్ చెన్నకేశవులు,లక్ష్మీనారాయణ,ముక్కంటి,చంద్రశేఖర్, అరుణ ,నసీమ, మనోజ్ కుమార్ మరియు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే మద్దిపాటి.
## బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసిన లంకా సత్యనారాయణ.

జనసముద్రం న్యూస్ ,మార్చి 5
ఏలూరు జిల్లా మార్చి 5 ద్వారకాతిరుమల.

ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం గ్రామ పంచాయతీ దేవినేనివారిగూడెం ప్రధాన రహదారి ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన బ్రిడ్జి నిర్మాణానికి ఇటీవలే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఉపాధి హామీ నిధులు ద్వారా రూ.50 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. గురువారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

వర్షాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని పూర్తిగా రాకపోకలు నిలిచిపోయేవని గోపాలపురం



బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న లంకా సత్యనారాయణ.

ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యేకి. కృతజ్ఞతలు తెలిపారు . ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని పూర్తి చేయాలనిఅధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నంగెడ్ల జ్యోతి ,సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ , సొసైటీ చైర్మన్ లు బొబ్బ రాము ,పోలిన శ్రీనివాసరావు , రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య , గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ. సత్యనారాయణ ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాల రావు , మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ , సొసైటీ డైరెక్టర్కమ్మ వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ కార్యదర్శి పెండ్లి విజయ్ బాబు , గుణ్ణం రవి , నాదెళ్ల వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భరత్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ లో రోబోటిక్ సర్జరీ తో మోకాళ్ల నొప్పులకు చెక్

**- యువత యాక్సిడెంట్లు నడవలేని వారికి రోబోటిక్ సర్జరీ తో నడక**
**- రోబోటిక్ సర్జరీ తో సహజ సిద్ధమైన నడక**
**- అందుబాటు ధరలో ఇప్పుడు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో**
**- ఆర్థోపెడిక్ సర్జన్ జనరల్ సర్జన్ విక్రమ్ బైరీ**

యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్ ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హోటల్ సంకల్ప్ లో బుధవారం రోబోటిక్ టెక్నాలజీ తో ఇటీవల మోకాలు మార్పిడి విజయవంతం చేసుకున్న బాధితులతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ విక్రం బైరీ ప్రజలకు అవగాహన కల్పించారు.
యాదాద్రి భువనగిరి జిల్లాలో యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో సౌజన్యంతో పలువురికి మోకాలు మార్పిడి శాస్త్ర చికిత్సలు జరిగాయని
ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా తమ జీవితాలను కొనసాగిస్తున్నారని పరిచయం చేశారు. యువత బైక్ యాక్సిడెంట్లలో మోకాళ్ళ రోబోటిక్ సర్జరీ తో మళ్ళీ నడిపించే విధంగా చికిత్స
ఈ సందర్భంగా డాక్టర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ సర్జరీ స్పెషలిస్ట్ జర్మనీ ఇంగ్లాండ్ దేశాలలో సర్జరీగా పనిచేసిన అనుభవజ్ఞులైన డాక్టర్ విక్రమ్ భారీ మాట్లాడుతూ నేడు మారుతున్న జీవనశైలి వల్ల వయసుతో సంబంధం లేకుండా చాలామందికి మోకాళ్ల నొప్పులు ఆర్థోరైటీస్ బారిన పడుతున్నారని కనీసం నడవడానికి కూడా ఇబ్బంది పడుతూ.... మెట్లు ఎక్కలేని స్థితిలో వారిగా తమ రోజువారి పనుల కోసం ఇతరులపై ఆధారపడటం పెరిగిందని అన్నారు. కానీ ఇప్పుడు రోబోటిక్ అసిస్టెంట్ సర్జరీ తో ఆ భయం అక్కరలేదని అన్నారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా మోకాలికి సరిగా సరిపోయేలా ఇంప్లాంట్ ను అమర్చగలరని దీంతో ఎలాంటి పొరపాట్లకు తావుండదని నొప్పి తక్కువగా ఉండటం రికవరీ వేగవంతంగా జరగడం ఈ పద్ధతిలో కణజాలాలకు తక్కువ నష్టం జరుగుతుందని కాబట్టి సర్జన్ తర్వాత నొప్పి చాలా తక్కువగా ఉంటుందని అన్నారు. సర్జరీ తర్వాత మోకాలు వంచడం నడవడం చాలా సహజంగా అనిపిస్తుందని మళ్లీ పాత రోజులు లాగా ఉత్సాహంగా నడపగలరని తెలిపారు. తీవ్రమైన మెకాల నొప్పులు ఆర్థరైటిస్ కీలవాతం తో నడక కష్టమైన వారు మందులు వాడిన ఫలితం లేని వారికి రోబోటిక్ చికిత్స ఒక వరం లాంటిదని అన్నారు. తక్కువ రక్తస్రావం కణజాలకు తక్కువ నష్టం వేగంగా కోలుకోవడం 24 గంటల్లో డిస్చార్జ్ అవ్వడం చికిత్స జరిగిన కొద్ది గంటల్లోనే నడక ప్రారంభించే అవకాశం ఉంటుందని అన్నారు. లిగిమెంటలను మెకాలు చుట్టు ఉండే లిగి మెంటలను చాలా జాగ్రత్తగా కాపాడవచ్చునని శస్త్ర చికిత్స తర్వాత మెకాలు వంచడం చాలా సహజంగా అనిపిస్తుందని తెలిపారు. అతి తక్కువ ధరలో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో మోకాలు మార్పిడి ఆపరేషన్లు అందుబాటులోకి తెచ్చిందని జిల్లా లోని బాధితులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతోపాటు అన్ని రకాల ఆర్థోపెడిక్ సర్జరీలు చేయడం జరుగుతుందని తెలిపారు.
**ఈసందర్భంగా డాక్టర్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ** మా సతీమణికి రోబోటిక్ మోకాల్ మార్పిడి చేయించడం జరిగిందని ఇప్పుడు పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని వారి పని వారు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, యశోద ఆసుపత్రి సిబ్బంది మేనేజర్ సుదర్శన్ రెడ్డి, రవితేజ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట అభివృద్ధిపై కలెక్టర్, టిటిడి జేఈఓకు టిడిపి నేతల వినతి
## బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 5:



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను గతంలోకన్నా మరింత అంగరంగ వైభవంగా నిర్వహించడంతో పాటు ఒంటిమిట్ట అభివృద్ధికి చేపట్టిన పనులను వేగవంతం చేయాలని గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు జడ్పిటిసి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డి, ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి, నాయకులు బొబ్బిలి రాయుడు, సాలాబాద్ బుజ్జి, మంటపంపల్లి ఎంపీటీసీ భాషా తదితరులు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తో పాటు టిటిడి జేఈఓ వీరబ్రహ్మంను ఒంటిమిట్ట లో కలిసి పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు.


**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ**

ఒంటిమిట్టలో జరిగే శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా భక్తులను ఆకర్షించే ప్రధాన ఆధ్యాత్మిక వేడుకలని పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలను గతంలోకన్నా మరింత అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు.
ముఖ్యంగా బ్రహ్మోత్సవాల్లో జరిగే స్వామివారి కల్యాణోత్సవంలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించేలాచర్యలుతీసుకోవాలని వారు సూచించారు.
అదేవిధంగా ఒంటిమిట్ట ప్రాంత అభివృద్ధికి సంబంధించి చేపట్టిన వివిధ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, దేవాలయం పరిసరాల్లో భక్తులకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని కోరారు. ఒంటిమిట్ట అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ను పూర్తిస్థాయిలో అమలు చేసి, పర్యాటక మరియు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని వారు అధికారులను అభ్యర్థించారు.
ఈ అంశాలను కలెక్టర్తో పాటు టిటిడి జేఈఓ వీరబ్రహ్మం దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత విషయాలను పరిగణంలోకి తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చెప్పులతో కొట్టుకున్న పారిశుధ్య కార్మికులు

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 05 మార్చి :-





అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పారిశుధ్య కార్మికుల మధ్య వర్గ విభేదాలు భగ్గు మన్నాయి. బుధవారం రాత్రి ఓ వర్గానికి చెందిన పారిశుధ్య కార్మికురాలిని, మరో వర్గంలోని పారిశుధ్య కార్మికుడు బాకీ ఉన్నట్లు సాకు చూపి ఓ సూపర్ వైజర్ చెప్పాడని పలుమార్లు ఆ పారిశుధ్య కార్మికురాలికి ఫోన్లు చేసి వేధించినట్లు తెలిసింది. దీంతో సహనం కోల్పోయిన ఆమె ఆగ్రహావేశానికిలోనై చెప్పుతీసుకొని చితక బాధింది.


# నరిశెట్టి కళ్యాణ మండపం నందు జరిగిన కోట ఏసుదానం పదవీ విరమణ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్,పల్నాడు జిల్లా, మాచర్ల, మార్చి 5;**
మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపం నందు గత 32 సంవత్సరాలుగా వైద్య, ఆరోగ్య శాఖ నందు విశిష్ట సేవలందించిన, ఫాగింగ్ & స్ప్రేయింగ్ లో పల్నాడు పులి గా పేరుగాంచిన, అధికారుల మన్ననలు పొందిన కోట ఏసుదానం ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి ఏసుదానం కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో పర్యవేక్షణ లోపం

- ఆక్సిజన్ ప్లాంట్ల మధ్యనే కార్ల పార్కింగ్
- మండే ఎండలకు జరగరానిది జరిగితే భారీ మూల్యం చెల్లించు కోవాల్సిందే



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 05 మార్చి :-**
అన్నమయ్య జిల్లా, మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ సైజు ఆక్సిజన్ ప్లాంట్ లు ఉన్నాయి. ఈ ప్లాంట్ లకు అనించి పలువురు కార్లను పార్కింగ్ చేశారు. ఆది చాలా ప్రమాదం అని తెలిసినా పర్యవేక్షించాల్సిన ఆసుపత్రి సూపర్వైజర్లు మిన్ను కుండి పోవడంతో భారీ ప్రమాదం పొంచి ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.
అసలే వేసవి కాలం, మండుతున్న ఈ ఎండల కే సాధారణ వాహనాలు పేలి పోతున్నాయి. ఇక పెట్రోల్ కార్ల గురించి వేరే చెప్పనక్కర లేదని ప్రమాదం జరిగాక స్పందించడం కంటే అధికారులు ముందే స్పందించి జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చల్లా వారి పుష్పాలంకరణ కార్యక్రమం లో పాల్గొన్న కొమెర దుర్గారావు



**జనసముద్రం న్యూస్, మాచర్ల రూరల్, మార్చి 5;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 3వ వార్డు టిడిపి అధ్యక్షులు ఉప్పుతోళ్ళ దుర్గారావు మేనకోడలు, కంభంపాడు వాస్తవ్యులైన చల్లా దుర్గారావు-శ్రీమతి పార్వతి దంపతుల ప్రథమ కుమార్తె చల్లా శ్రీలత పుష్పాలంకరణ కార్యక్రమం మాచర్ల మండలం లోని కంభంపాడు గ్రామంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బూత్ ఇంఛార్జ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కలిసిన కొమెర దుర్గారావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 5 ;**
గుంటూరును అభివృద్ధి చేస్తున్న నాయకుడు, ఎంపీ, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామ ఆలయ అన్నదానం ట్రస్ట్ కు రూ. లక్ష విరాళం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 5 :**
ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయం అన్నదానం ట్రస్ట్ కు రూ. 1,01,116 విరాళం గురువారం అందింది.
ఈ మేరకు అన్నమయ్య జిల్లా బి.కొత్తపేట మండల కేంద్రానికి చెందిన స్థానిక వ్యాపారి ఎస్. వెంకట రత్నమయ్య, ఎస్. సుభద్రమ్మ దంపతులు విరాళం డిడిని టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మంకు ఒంటిమిట్టలోని టిటిడి సమావేశ మందిరంలో అందించారు.
ఈ సందర్భంగా దాతను టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం శాలువాతో సన్మానించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో అన్నదానం ప్రత్యేక అధికారి జి ఎల్ ఎన్ శాస్త్రి, డిప్యూటీ ఈవోలు శ్రీ రాజేంద్ర కుమార్, శివప్రసాద్, సెల్వం తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్లో టెన్త్ విద్యార్థులకు బుక్స్, ఫైల్స్ అందజేత



**జనసముద్రం న్యూస్, కారంపూడి, మార్చి 5 ;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ టెన్త్ విద్యార్థులకు భారత సేవా సహకార సంస్థ సభ్యులు రవికిరణ్ విద్యార్థులకు ఈనెల 16వ తేదీన జరిగే పబ్లిక్ పరీక్షల సందర్భంగా బుధవారం శుభాకాంక్షలు అందజేస్తూ, బుక్ ఫైల్స్ ను వితరణ చేశారు.
**ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ..**
రానున్న పరీక్షలకు ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని బాగా చదివినప్పుడే ఆత్మస్థైర్యం వస్తుందని చెప్పారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చక్ర సిమెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని అబ్దుల్ కలాం, పీవీ నరసింహారావు వంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని, విలువలతో కూడిన విద్యనభ్యసించి దేశభక్తితో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సుహాసిని తో పాటు ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణమూర్తి, నాగేశ్వరావు, బాబురావు, పాఠశాల పదవ తరగతి అధ్యాపక బృందం, రామకృష్ణ,రవి ప్రసన్న ,రాఘవమ్మ , వెంటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ప్రేమ షరతులులేని అనంతమైంది

**కుందుర్పి, మార్చి.5, జనసముద్రం న్యూస్ :**
సమాజంలో తల్లి ప్రేమ దివ్యమైన షరతులు లేనిది అనంతమైనది అని వివేకానంద మిషన్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్, రామకృష్ణ మఠం ధీర మాత, ప్రతినిధి, అర్జీ శాంతి కుమారి అన్నారు. గురువారం మండల పరిధిలోని బసాపురం గ్రామంలో ధీర మాత కార్యక్రమం పైన స్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీరా మాత ప్రెసిడెంట్ ఆర్, జి, శాంతకుమారి మాట్లాడుతూ. తల్లి బిడ్డ యొక్క బాబోగులు గురించి ప్రతి నిమిషం తల్లి తపిస్తూ బిడ్డకు ఉజ్వలమైన భవిష్యత్తు ఇవ్వాలని తపిస్తుందన్నారు. అయితే నేటి సమాజంలో బిడ్డలను సరైన దిశగా పెంచడం అనేది పలు సవాళ్ళతో కూడికోయింది అన్నారు. పిల్లలను పెడత్రోవ పట్టించడానికి ఎన్నో అంశాలు సమాజంలో విసురుతున్న తరుణంలో బిడ్డల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకుండా ఉండాలంటే తల్లి ఒక బిడ్డను భూమి మీదకి మీ దివ్యంగా తన గర్భంలోనే సంస్కారాలు అందించి చక్కటి విలువల కలిగిన బిడ్డ ఎలా తన జీవితంలో ఆహ్వానించాలో కాబోయే తల్లికి తెలియలన్నారు. ఆదిశగా కాబోయే తల్లులను ప్రేరేపించే వారికి గౌరవించే దిశలో భాగ్యమే రామకృష్ణ మఠం స్వామీజీల ప్రేరణలోని మా ధీర మాత కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ఆరోగ్యవంతమైన తెలివైన దివ్య గుణాల కలిగి పండింటి బిడ్డను ప్రసవించేలా గర్భిని స్త్రీలకు ఆధ్యాత్మిక, శాస్త్రీయ ఉచిత శిక్షణ తరగతుల ద్వారా అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# తంగాల శంకర్ విందులో పాల్గొన్న టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**
చిన్నమండం మండలం బలిజపల్లెలో మిషన్ ఉత్తన్న కుమారుడు తంగాల శంకర్ కేశాపురం జాతరను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు గురువారం పాల్గొన్నారు
విందుకు విచ్చేసిన ప్రసాద్ బాబు కి శంకర్ మరియు వారి కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు.
ఈసందర్భంగాశంకర్ ప్రసాద్ బాబు ని పూలమాలతో సత్కరించి, శాలువా కప్పి సాదరంగా గౌరవించారు.
సందడి: కేశాపురం జాతర సందర్భంగా జరిగిన ఈ విందులో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మైటీడీపి యాప్ ప్రజల్లో విస్తృత ఆదరణ



**రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**
రామాపురం మండలం నీలకంఠరావుపేట గ్రామంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి బిరాంప్రసాద్బిరెడ్డి ఆదేశాల మేరకు!
లక్ష్మీబిప్రసాద్బిరెడ్డి సూచనల మేరకు!
తెలుగుదేశంబిపార్టీబిఅధికారిక మై టిడిపి అధికారిక యాప్ ను గ్రామ నాయకుల సహకారంతో!
ప్రభుత్వ అధికారిక యాప్ను ప్రజల్లో విస్తృతంగా డౌన్లోడ్ చేయించి, యాప్లో ఉన్న సేవలు మరియు ప్రయోజనాల గురించి సమగ్రంగా వివరించడం జరిగింది.
యాప్ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలు, సేవలు, ఫిర్యాదు వ్యవస్థ, తాజా సమాచారం వంటి అంశాలను ప్రతి ఒక్కరికి వివరించి డౌన్లోడ్ చేసుకున్న వారు యాప్ ఉపయోగకరతను గుర్తించి సంతోషం వ్యక్తం చేశారు.
ఇంటింటికీ వెళ్లి , పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు నాయకత్వం దిశగా చేపట్టిన చర్యలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఐటిడిపిబినియోజకవర్గబిఅధ్యక్షుడుబినాగభూషణబి రెడ్డి . నీలకంఠరావుపేట గ్రామ నాయకులు, మా భాష ,పెంచలరెడ్డి ,నియాజ్ ,ఆయుబ్ ఖాన్, ఫారుక్వల్లి,మరియు,కార్యకర్తలుపాల్గొనడం జరిగింది.

# మార్షల్ ఆర్ట్స్ లో ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**జనసముద్రం న్యూస్,సీతమ్మధార,విశాఖపట్నం,మార్చి7**
జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపించారు మురళి నగర్ బొత్స కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ పోటీలందు ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థులు పాల్గొని కాటా విభాగము నందు కుమిటే విభాగంలో గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ మెడల్స్ పథకాలు సాధించినట్లు చీఫ్ కోచ్ బి రాజేశ్వరరావు తెలియజేశారు
కాటా విభాగంలో అండ్ 8 లో జి ప్రవల్లిక బ్రాంచ్ మెడల్, ఎన్ రితిక సిల్వర్ మెడలు, అండర్ టెన్ విభాగంలో వి తేజశ్రీ సిల్వర్ మెడల్ సాధించగా, అండర్ నైన్ బాయ్స్ విభాగంలో బి సమిత్ నందన్ కి 2 సిల్వర్ మెడల్స్, అండర్ 11 విభాగంలో పి దుర్గేశ్వర్ కి కాటా గోల్డ్, కుమితీలో బ్రాంచ్ మెడల్, బి కుషాల్ రెడ్డి కాటా బ్రాంచ్ కొమిటేలో సిల్వర్ మెడల్, అండర్ 12 లో బి రుత్విక్ కాటాలో గోల్డ్, కుమితే లో సిల్వర్ మెడల్, ఎస్ ఎం డి హెచ్ రజా కి కాటా లో గోల్డ్ మెడల్, కుమితేలో సిల్వర్ మెడలు సాధించినట్లు తెలియచేశారు
ఈ కార్యక్రమంలో పలు పథకాలు సాధించిన విద్యార్థులందరిని, కోచ్ ను సీతమ్మధార ఎస్ఎఫ్ ఎస్ స్కూల్, ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్ గారు మరియు టీచర్స్అందరుఅభినందించారని చీఫ్ కోచ్ బి.రాజేశ్వరరావు తెలియజేశారు

# కూనవరం గ్రామంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం




**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 5/జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలం కూనవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పట్టాదారు పాస్పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. తహసీల్దార్ అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం రాజముద్రతో జారీ చేసిన పాస్పుస్తకాలను అత్యంత పారదర్శకంగా రైతులకు అందజేస్తున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. మొత్తం 567 మంది రైతులకు గాను, తొలి విడతగా 250 మందికి పాసు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే డీటీ రుద్రం సీతారామం, పీఏసీఎస్ చైర్మన్ మాధవరపు కోటేశ్వరరావు, వీఆర్వో గోసాల చిన్న, సర్వేయర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పీఏపల్లి జెడ్పీ హైస్కూల్లో జరిగిన సెల్ఫ్ గవర్నమెంట్ ప్రోగ్రామ్




**జనసముద్రం, పీఏపల్లి, నల్గొండ జిల్లా, మార్చి 5;**
మండల కేంద్రమైన పీఏపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ ప్రోగ్రామ్ గురువారం జరిగింది.
ఈ ప్రోగ్రామ్ లో మెఘావత్ రామకృష్ణ నాయక్ , గ్రామస్తులు, ఉన్నతాధికారులు మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమా



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 5;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 8వ వార్డుకు చెందిన వైసీపీ కార్యకర్త ఆడెపుఅన్నమ్మఅనారోగ్యతోమరణించగా,
ఆమె కుటుంబ సభ్యులకు పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ఆమె చేతుల మీదుగా, 8వ వార్డు కౌన్సిలర్ మందా సంతోష్ రావు ఆధ్వర్యంలో మాచర్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుటుంబ సభ్యులు ఆడెపు మరియదాసు, ఆడెపు యేసయ్యలకు ఆర్థిక సహాయం నిమిత్తం రూ. 10,000/- అందజేయడం జరిగింది.


# రైతులతో కలసి సీఎంను కలిసిన బొడ్డు వెంకటరమణ చౌదరి






**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 5/జనసముద్రం న్యూస్ :**
రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి మరియు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితుల సమస్యలపై రూడా చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. పురుషోత్తపట్నం పథకం కోసం భూములిచ్చిన సీతానగరం మండలం (నాగంపల్లి, చినకొండేపూడి, పురుషోత్తపట్నం) రైతుల్లో 92 మందికి ఇంకా పరిహారం అందలేదని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 75 ఎకరాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేసి, చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవాలని కోరారు. అలాగే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పొగాకు సంబంధించి సిగరెట్లపై విధించిన పన్నును కేంద్రంతో మాట్లాడి తగ్గించే విధంగా చర్యలు తీసుకోవడానికి కృషి చేయాలని లేనియెడల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని, కనీసం రైతులకు మద్దతు ధర వచ్చే పరిస్థితి ఉండదని రైతులు సీఎంకు వివరించారు. వీటిపై సీఎం సానుకూలంగా స్పందించి, చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులేని కృష్ణ చైతన్య, గుర్రం ఉదయ్, గొల్లపూడి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుమల షాపింగ్ మాల్ ను ప్రారంభించిన యనమల మదన్మోహన్






**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5**
లక్కిరెడ్డిపల్లి కు చెందిన పిచ్చినేని ధనుంజయ ఆహ్వానం మేరకు రామాపురం రోడ్డులోని నూతనంగా నిర్మించిన శ్రీ తిరుమల షాపింగ్ మాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆయన మాట్లాడుతూ శ్రీ తిరుమల షాపింగ్ మాల్ దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని ధనుంజయ ఆర్థికంగా స్థిరపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు
ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు జనార్దన్ రెడ్డి, కావలి ఆంజనేయులు, యనమల విశ్వనాథ,తుమ్మల మల్లికార్జున, వేదమూర్తి రెడ్డి, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, రజాక్, గ్రామ అధ్యక్షుడు యోగాంజిల్ రెడ్డి, డీలర్ అన్వర్ భాష, సయ్యద్ మసూద్, ముక్తార్ అహ్మద్,చింతకుంటపల్లి బాబు, మురికి నాటి వెంకటరమణ,రామచంద్ర, ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య,ఆదిమూలం గంగయ్య, నాగ శేషు, కిరణ్, తుమ్మల హరి, వెంకటేష్, రిజ్వాన్, శివాజీ, చలపతి, రామాంజనేయులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా యంత్రాంగం, టిటిడి సమిష్టిగా సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్

### ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 5:**
ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామనవమి మరియు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అధికారులకు సూచించారు.

గురువారం సాయంత్రం ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తదితర అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 26న అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమై, మార్చి 27న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని తెలిపారు. ఏప్రిల్ 1న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పట్టు వస్త్రాల సమర్పణ జరగనుందని చెప్పారు.

ఈ సందర్భంగా టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం మాట్లాడుతూ, భక్తుల రద్దీ దృష్ట్యా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, గ్యాలరీలు, పార్కింగ్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలువపందిళ్లు, తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు.

అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ, అంబులెన్స్ సేవలు,నిరంతరవిద్యుత్సరఫరా, పుష్పాలంకరణలు, సాంస్కృతికకార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులతో జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.

అంతకుముందుశ్రీకోదండరామ స్వామి ఆలయంలో స్వామి వారిని జిల్లా కలెక్టర్ దర్శించుకున్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు మనోహరం, వేంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు రాజేంద్ర కుమార్, సెల్వం, శివప్రసాద్, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి జి ఎల్ ఎన్ శాస్త్రి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ,గరికపాడు, కటిక చీకటిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ బోర్డర్ చెక్ పోస్ట్

- గత వారం రోజుల నుంచి కటిక చీకటిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ బోర్డర్ చెక్పోస్ట్
- రాత్రి అయితే ప్రమాదంలో పొంచి ఉన్న ఆంధ్రప్రదేశ్ బోర్డర్ చెక్ పోస్ట్
- ఎన్ హెచ్ ఐ నిర్లక్ష్యమా?
- విద్యుత్ శాఖ నిర్లక్ష్యమా?
- పోలీస్ శాఖ నిర్లక్ష్యమా?
- ఈ కటిక చీకటికి కారణం ఎవరు?
- ఈ కటిక చీకటిలో ప్రమాదానికి గురి కావాల్సింది వాహనదారులేనా?






**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 05,**
**జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జి**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు చెక్పోస్ట్ ఆంధ్ర ప్రదేశ్ కి మెయిన్ బోర్డర్ గా ఉన్న చెక్ పోస్ట్ దగ్గర విద్యుత్ లేక కటిక చీకటిలో ఉన్నందున వాహనదారులకు మృత్యువాతకు గురయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది, దీనికి సంబంధించి ఎన్ హెచ్ ఐ సంస్థ వారు గాని విద్యుత్ శాఖ, లైన్మెన్ గాని అధికారులు గానీ, ఏఈ గాని పట్టించుకోకపోవడం దురదృష్టకరం,

ఆంధ్రప్రదేశ్ బోర్డర్ చెక్పోస్ట్ అంటే దానికి దగ్గరలో ఉన్న చిల్లకల్లు పోలీస్ శాఖ అధికారులు కూడా ఈ చెక్ పోస్ట్ పరిధిలో పర్యవేక్షణ లేకపోవడం దురదృష్టకరం.

ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు కోల్పోయిన తర్వాత మాత్రమే అధికారులు స్పందిస్తారా?

ఎన్ హెచ్ ఐ సంస్థకు టోల్గేట్స్ వసూలు చేయటం తప్ప వాహనదారులకు భద్రత ఇవ్వాలని, కల్పించాలని ఎన్ హెచ్ ఐ సంస్థకు తెలియదా? ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?

ఎన్ హెచ్ ఐ 65 రహదారిపై విద్యుత్ లైట్లు లేకపోవడం దురదృష్టం టోల్గేట్స్ పేర్లతో రుసుము వసూలు చేస్తూ ప్రజలకు ఇవ్వాల్సిన సర్వీస్ ను ఇవ్వకుండా రహదారులపై ప్రమాదాలు జరగడానికి కళ్ళు కట్టినట్టుగా ఈ సంఘటన కనిపిస్తూ ఉంది, సరైన రీతిలో ప్రజలకి అవసరమైన వసతులు కల్పించకపోవటం వల్ల హైవేలపై ఎన్నో ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు రోడ్డుపై పడ్డ పరిస్థితులు ఎన్నో చూశాము, అటువంటివి గరికపాడు చెక్పోస్ట్ వద్ద జరగకుండా అధికారులు మరియు జగ్గయ్యపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వెంటనే దీనిపై స్పందించి గరికపాడు చెక్ పోస్ట్ దగ్గర విద్యుత్తు మరియు పోలీసు వారిని నియమించాలనివాహనదారులు మరియు అక్కడున్న ప్రజలు కూడా డిమాండ్ చేస్తున్నారు.

# వైసిపి కబ్జా చేసిన భూములను పేదలకు పంచాలి -టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 5:**
ఒంటిమిట్ట మండల లో వైసీపీ నాయకులు కబ్జా చేసిన భూములను పేదల పంపిణీ చేయాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. పార్టీఒంటిమిట్ట మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కబ్జా చేసిన భూములు గురించి ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది విలేకర్ల సమావేశంలో లో మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య టిడిపి సీనియర్ నాయకులు ఎంవి రమణ లాయర్ రామదాసు ఆలూరి నరసింహ ప్రసాద్ చంద్రపాల్ భూములు కబ్జా విషయంపై మాట్లాడి ఉన్నారు ఒంటిమిట్ట మండలంలో వందలాది ఎకరాలు వైసీపీ నాయకులు కబ్జా చేశారని ఆరోపించారు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్న జిల్లా అధికారులకు రెవెన్యూ అధికారులకు పలుమార్లు వైసిపి కబ్జా చేసిన భూములను పేదల పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు వైసిపి నాయకులు కబ్జా చేసిన భూములు పేదల పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రెస్ మీట్ లో పాల్గొన్న నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ పత్తి సుబ్బరాయుడు నామాల వెంకటసుబ్బయ్య టి వెంకటయ్య నాగరాజు వెంకటరెడ్డి పిచ్చయ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# ఈనెల 8న జరుగునున్న నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం



**జనసముద్రం న్యూస్, దుర్గి, మార్చి 5;**
పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని అడిగొప్పల శ్రీ నిదానంపాటి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవము ఈ నెల 8వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు యాగంటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. కావున అధిక సంఖ్యలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.

# నిదానంపాటి అమ్మవారి హుండీ లెక్కింపు



**జనసముద్రం న్యూస్, దుర్గి, మార్చి 5;**
ది.02.03.2026 న పల్నాడు జిల్లా దుర్గి మండలం లోని అడిగొప్పల నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారికి భక్తులు కానుకలు మరియు ముడుపులు హుండి నందు సమర్పించిన వాటిని దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు మరియు దేవాదాయశాఖ సత్తెనపల్లి ఇనస్పెక్టర్ వి. లీలావతి పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది మరియు భక్తులు లెక్కించగా.. 47 రోజులకు గాను అమ్మవారి హుండీ ఆదాయం రూ.21,17,900/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ కె.ఆదిశేష నాయుడు తెలిపారు.

# మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి గుండెపోటుతో మృతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జనసముద్రం న్యూస్, మార్చి 5 :**
కీర్తిశేషులు గోనెల నారాయణ సతీమణి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి గురువారం పాల్వంచ లోని శ్రీనగర్ కాలనీ లో గుండెపోటుతో మరణించారు.

జిల్లాల విభజన జరగకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఆమె కీలకపాత్ర పోషించారు.

కాగా ఆమె స్వస్థలం టేకులపల్లి మండలం, ముత్యాలంపాడులో శుక్రవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



మృతి చెందిన గోనెల విజయలక్ష్మి (ఫైల్ ఫోటో)

# మెదక్ జిల్లా టేక్మాల్ మండలం తంపులూరు గ్రామంలో శివపార్వతుల కల్యాణోత్సవం.





**(జనసముద్రం న్యూస్,) మార్చి 5 టెక్మాల్**
టెక్మాల్ మండల పరిధిలోని తంపులూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చన అభిషేకాలను నిర్వహించారు.

ఆలయ ఆవరణంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు కల్యాణోత్సవం అనంతరం గ్రామంలో విగ్రహాలను ఊరేగింపు చేశారు. ఊరేగింపు సందర్భంగా స్వాములు చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్త జనానికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

భజన గీతాలతో శివాలయం మారుమోగింది. ఇందులో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ మండలంలో యదేచ్చగ అక్రమ ఇసుక తోలకాలు.

- లోడ్ చేసిన ఇసుక ట్రాక్టర్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆగి కొంతసేపటి తర్వాత తిరుగు ప్రయాణం ...
- రెవెన్యూ శాఖ అండదండలతోనే ఇసుక దందా నడుస్తుందని స్థానికులు ఆరోపణ ...
- అనాధికారిక ఇసుక ర్యాంపు నిర్వహణతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి...
- చేష్టలుడికి చూస్తున్న రెవెన్యూ శాఖ...

**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



పినపాకనియోజకవర్గం లోని బూర్గంపాడు మండలంలో పట్టపగలే యదేచ్చగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది. అనుమతులు లేని ఇసుక ర్యాంపు నిర్వహణతో రెవెన్యూ శాఖ పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం చేకూరుతుది.పగటిపూట సాక్షాత్తు ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా లోడ్ చేసిన ఇసుక ట్రాక్టర్ కొద్దిసేపు ఆగి ట్రాక్టర్ డ్రైవర్ ఎమ్మార్వో ఆఫీస్ లోపలికి వెళ్లి కొద్దిసేపు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బందితో మంతనాలు ఆడినట్లు తెలుస్తుంది. తర్వాత యధా మామూలుగా బయటికి వచ్చి ట్రాక్టర్ తీసుకొని వెళ్ళిపోయాడు అని అది చూసిన ప్రత్యక్ష సాక్షులు స్థానికులు చెబుతున్నారు. ఓ పక్క నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లకు భవన నిర్మాణాలకు ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు లబ్ధిదారులు. మరోపక్క బూర్గంపాడు మండలంలో ఇసుక దందా రెవిన్యూ అధికారుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా కొనసాగుతుందనిప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. పట్టపగలే రెవెన్యూ శాఖ అధికారుల అండదండలు సహకారం లేకుండా ఇసుకను పట్టపగలు తరలించడం సాధ్యం కాదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇసుక అందుబాటులో లేక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఆగిపోతుంటే మరోపక్క మండలంలో ఇసుక దందా రెవెన్యూ శాఖ అండదండలతో జోరుగా నడుస్తూ అక్రమార్కుల జేబులు నింపుతోంది అని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

ఏటువంటి అనుమతులు లేకుండా అనాధికారికంగా ఇసుక రాంపులు నిర్వహిస్తూ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక మాఫియా కు సహకరిస్తున్న బూర్గంపాడు మండలంలోనీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను స్థానిక ప్రజలు కోరుతున్నారు .బూర్గంపాడు మండలంలో జరుగుతున్న ఇసుక దందాపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వస్తున్న ఇసుక దందాకు సహకరిస్తున్న అధికారులపై అక్రమార్కులపై చర్యలు తీసుకొని బూర్గంపాడు మండలంలో సామాన్యులకు ఇసుక అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రాయికల్ లో మిత్రులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవీందర్

రాయికల్జనసముద్రం న్యూస్, ప్రతినిధి మార్చి, 05

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో హోలీ వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ మిత్రులతో పాలడుగు సుభాష్ రెడ్డీ. కొంగరి తిరుపతి రెడ్డి. రవి. రాజేందర్ రెడ్డి. కటికె సతీష్. ఏద్దశీడి లింగారెడ్డిలతో కలిసి హోలీ సెలబ్రేషన్ చేసుకున్నారు

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ రంగుల పండుగ అనేది చెడును పారద్రోలి మంచి కొరకని పట్టణవాసులు అందరూ శాంతియుతంగా హోలీ పండుగ వేడుకలు జరుపుకోవాలని రవీందర్ అన్నారు ఈ సందర్భంగా చైర్మన్గా ఎన్నికైన కటకం రవీందర్ ను


మిత్రులు ఎద్దండి లింగారెడ్డి, పాలడుగు సుభాష్ రెడ్డి,



కొంగరి తిరుపతిరెడ్డి, రవి, రాజేందర్ రెడ్డి, కటికె సతీష్, పాల్గొని చైర్మన్ రవీందర్ పరస్పర హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## దరూర్ లో ఇందిరమ్మ ఇల్లుగృహప్రవేశంనికి హాజరైన ఎం ఎల్ ఎ డాక్టర్ సంజయ్ కుమార్





జగిత్యాల జిల్లా ప్రతినిధిజనసముద్రం న్యూస్, మర్చి,05 (రాయికల్)

జగిత్యాల జిల్లా ధరూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆడబిడ్డకు చీర కానుక పెట్టీ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగం ప్రణీత దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కొత్తపల్లి లింగం ప్రణీత కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కానుకగా చీర ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసీ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు సర్పంచ్ శీలం సురేందర్,ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్,ఎంపీవో వాసవీ,కార్యదర్శి అజయ్, మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ మల్లేశం,సర్పంచ్ లు గోడిసెల గంగాధర్, సంగేపు మహేష్,మాజీ ఉప సర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు,అర్బన్ మండల,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న.-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దంపతులు



జగిత్యాల జిల్లా జనసముద్రం న్యూస్, ప్రతినిధి మార్చి,05 (రాయికల్)

జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈరోజు హైదరాబాద్ ప్రజా భవన్ లో తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారి కుమారుడు సూర్య విక్రమాదిత్య ముందస్తు వివాహ వేడుక జరిగింది ఈ వేడుకలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆయన సతీమణి రాధికా దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సంజయ్ కుమార్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి ఈ వివాహ వేడుకల్లో పలువురుప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## వేసవిలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్

జనసముద్రం న్యూస్,, మార్చి 5, 2026ఉమ్మడి గుంటూరు జిల్లా

బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ జె. వేణుగోపాల్ కుమార్ వేసవి కాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండలు తీవ్రత పెరగనున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పగటి సమయంలో బయటకు వెళ్లేటప్పుడు తలకు గుడ్డ లేదా టోపీ ధరించడం, గొడుగు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అలాగే తగినంతగా నీరు తాగడం, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

అత్యవసర పనులు ఉంటేనే మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లాలని, వృద్ధులు మరియు చిన్నపిల్లలు ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.



KATTAM KRISHNAVENI
Cell: 9059831308
9951329609
MADHURA ASSOCIATES
UNSECURED BUSINESS LOANS
All types of Loans:- Business Loans, Personal Loans, Mortgage Loans, Housing Loans etc...
H.No. 3-9-22/83, Ashok Nagar, Mallapur, ECIL Post, Medchal-Malkajgiri, Telangana-500062.
Email: kattamkrishnaveni16@gmail.com

## రాయికల్ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అవసరమని రాయికల్ మున్సిపల్ చైర్మన్ కాట్కామ్ రవీందర్

రాయికల్ వార్తాలోకం ప్రతినిధి
జనసముద్రం న్యూస్, మార్చి,05

ప్రజల సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని మున్సిపాల్ చైర్మన్ కట్టేకొల రవీందర్ అన్నారు బుధవారం పిఆర్టియు టీఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కటకం రవీందర్ వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్ ఎలిగేటి లతిక అనిల్లను బుధవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్




మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమంలో పి ఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నాం రమేష్ రాష్ట్ర కార్యదర్శి గజేంగి రాజేశం లక్కడి రాజిరెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కన్నవేణి మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతి సతీష్ మండల శాఖ అధ్యక్షుడు అంతడుపుల

గంగరాజశీ ప్రధాన కార్యదర్శి రాపర్తి నరసయ్య మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయరాజ్కార్యదర్శి సిలువేరి రమేష్, ఉసుకోలరాము,మాచర్ల మహేష్, బెజ్జంకి హరికృష్ణ,బూరుగుశ్రీకాంత్,పవన్ లు పాల్గొన్నారు

## రాయికల్ ప్రగతి పాఠశాల అధినేతల పెళ్లిరోజు సందర్భంగా నివేదిత వృద్ధాశ్రమంలో “అన్నదానం“-విద్యార్థులచే హోలీ సంబరాలు

రాయికల్ జనసముద్రం న్యూస్, ప్రతినిధి మార్చి, 05

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతిఉన్నతపాఠశాలఅధినేతలబాలె జయశ్రీ శేఖర్ దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని సేవాకార్యక్రమంగా నిర్వహిస్తూ ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు.

ఈ సందర్భంగా వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆశీస్సులు స్వీకరించారు.అనంతరం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు వృద్ధులతో కలిసి హోలీ వేడుకలను ఆనందంగా నిర్వహించారు. రంగుల సందడి మధ్య విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలుప్రదర్శించగా,వృద్ధులు సంతోషంగా పాల్గొన్నారు.

ఈ వేడుకలతో ఆశ్రమం ఆనందోత్సాహాలతో కళకళలాడిందిఈ సందర్భంగా బాలె శేఖర్ మాట్లాడుతూ, “మా వివాహ వార్షికోత్సవాన్ని



వృద్ధుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. పెద్దల ఆశీస్సులు జీవితంలో మరింత స్ఫూర్తినిస్తాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాము,” అని తెలిపారు.వృద్ధులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని, యువతలో సేవాభావాన్ని పెంచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు స్వామి, గోపాల్ రెడ్డి, రమ్య, శ్రీలక్ష్మి, సమాజ సేవకులు ఎనుగందుల రమేష్, నివేదిత వృద్ధాశ్రమ పర్యవేక్షకుడు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత బీర్ పూర్ ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి లొంగుబాటు -?

జగిత్యాల జిల్లా
జనసముద్రం న్యూస్, మార్చి 05 (రాయికల్)

“ఉప్పు మడిగే లో ఉప్పెన లేసి లొత్తునూరులో లొల్లే వుట్టే మద్దునూరులో మంటలు లెసే“ అనే నినాదంతో జగిత్యాల జిల్లా పాత తాలూకా కేంద్రం రైతుకూలీ సంఘ జైత్రయాత్ర ద్వారా జగిత్యాల పాత తాలూకాలో నక్సలైట్లుగా చేరడం అందులో భాగంగానే ఒకే సామాజిక వర్గానిపై తిరుగుబాటు చేసిన మావోయిస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి లొంగిపోతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి ఆయన ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో లొంగిపోనున్నారని, అనంతరం కేంద్రానికి అప్పగించనున్నారని సమాచారం.



కరీంనగర్ జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అడవి పార్టీలన్నీ ఏకమై మావోయిస్టు పార్టీగా ఏర్పడినప్పుడు ఆయన తొలి దేశ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు

కొంతకాలంగా ఆయన నేపాల్లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది ఈ మధ్యలో దేవ్ జి అలీయస్ తిప్పర్తి తిరుపతి లొంగిపోయిన తర్వాత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి ఆచూకీ కొరకు మధ్య వార్తి గా అతను కూడా దేవిజీ సమాచారం మేరకు గణపతి అలియాస్ ముప్పల లక్ష్మణరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా దగ్గర లొంగిపోతున్నట్టు విశ్వసనీయ సమాచారం

## రాష్ట్రస్థాయి జర్నలిస్టుల సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై ప్రశంసలు

ఏలూరు జిల్లా జనసముద్రం న్యూస్,05/03/02026

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ “చలో విజయవాడ” కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పనితీరుపై రాష్ట్రస్థాయి జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రశంసలు కురిపించారు. సభ వేదికపై రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టుల సమక్షంలో ఎమ్మెల్యే చేపడుతున్న కార్యక్రమాలను వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు.రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. ముఖ్యంగా జీలుగుమిల్లి ప్రాంతంలో విలేకరులకు



ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ, జర్నలిస్టుల సంక్షేమంపై ఆయనకు ఉన్న గౌరవం, కట్టుబాటు స్పష్టంగా కనిపిస్తున్నదని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయిలోహిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తర్వాత జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,వారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇళ్లస్థలాల పంపిణీ పనిని ముమ్మరం చేస్తున్న నాయకుడిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును జర్నలిస్టు సంఘాల నాయకులు కొనియాడారు.

ఈ సందర్భంగా సభలో పాల్గొన్న జర్నలిస్టులు మరియు సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేపడుతున్న కార్యక్రమాలకు హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

## దుర్గా భవానీ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి - ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని)

**- గురునానక్ కాలనీలో కనకదుర్గా భవానీ మాతాజీ ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్**

విజయవాడ: మార్చి 05 జనసముద్రం న్యూస్, ప్రతినిధి

విజయవాడ:కనకదుర్గా భవానీ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని శ్రీ రామ మందిర్ సభా ఆలయ ప్రాంగణంలో శ్రీ కనకదుర్గా భవానీ మాతాజీ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) ముందుగా కనకదుర్గా భవానీ మాతాజీప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కు రామ్ మందిర్



సభ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఎంపీకి స్వాగతం పలికిన వారిలో శ్రీ రామ్ మందిర్ సభా కమిటీ సభ్యులు గోపాల్ శర్మ, సునీల్ చడ్డా, ఎస్



ఎన్ కుమార్ , సుభాష్ చంద్ర గుప్తా తదితరులు ఉన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram